తెలంగాణ ప్రభుత్వం

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాదు జిల్లా.

నోటిఫికేషన్ సంఖ్య :1170- II/E.O.II/ 2026 తేదీ: 27.07.2026

## నోటిఫికేషన్

హైదరాబాదు జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల (5) ఐ.సి.డి.యస్ project పరిధిలో ఖాళీగా ఉన్న మెయిన్ అంగన్ వాడి టీచర్లు పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళ అభ్యర్థినుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరనైనది. ఖాళీలు, విద్యార్హత మరియు రిజర్వేషన్ లకు సంభదించిన పూర్తి వివరములు http://wdcw.tg.nic.in వెబ్ సైట్ నందు పొందగలరు.

| క్రమ సంఖ్య | ఐ.సి.డి.యస్ కార్యాలయం పేరు | అంగన్ వాడి టీచర్లు మొత్తం |
|---|---|---|
| 1 | ఐ.సి.డి.యస్ – చార్మినార్ | 40 |
| 2 | ఐ.సి.డి.యస్ – గోల్కొండ | 27 |
| 3 | ఐ.సి.డి.యస్ – ఖైరతాబాద్ | 17 |
| 4 | ఐ.సి.డి.యస్ – నాంపల్లి | 38 |
| 5 | ఐ.సి.డి.ఎస్ – సికింద్రాబాద్ | 59 |
| | మొత్తం: | 181 |

**దరఖాస్తు రంభ తేదీ: 29.07.2026, ఉదయం 10.30 AM నుండి**
**దరఖాస్తు ముగింపు తేదీ: 22.08.2026 సాయంత్రం 5.00 PM వరకు.**

**అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు:**

- సదరు అభ్యర్థినిలు తప్పనిసరిగా ఇంటర్మీడియట్/ క్లాస్ 12 ఉత్తీర్ణులై ఉండవలయును.
- వయస్సు: 01/07/2026 నాటికి 18 సంవత్సరములు నుండి 35 సంవత్సరములలోపు ఉండాలి.
- సదరు అభ్యర్థినిలు తప్పనిసరిగా స్థానికంగా సంబందిత వార్డు వాస్తవ్యులై ఉండవలయును మరియు సంబందిత తహసిల్దార్ గారిచే ధృవీకరించిన నివాస ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలయును. ఈ నోటిఫికేషన్ జారీ చేసిన తేదికి ఒక సంవత్సరము లోపు తీసుకున్న నివాస ధృవీకరణ పత్రములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.
- రిజర్వేషన్: పోస్టువారీగా నిర్దేశించిన రోస్టర్ పాయింట్ (కులం/వర్గం)కు సంభందించిన అభ్యర్థినులు మాత్రమే అర్హులు.
- "ఎస్సీ (SC) అభ్యర్థుల విషయానికొస్తే (group-I, II మరియు III), రోస్టర్ పాయింట్ ప్రకారం ఎస్సీలకు కేటాయించిన రిజర్వుడ్ పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేనట్లయితే, ఆ పోస్టులను చట్టంలోని సెక్షన్ 3 లో పేర్కొన్న విధంగా తదుపరి groupనకు చెందిన షెడ్యూల్డ్ కులాల (SC) అభ్యర్థులతో భర్తీ చేయడం జరుగుతుంది(G.O. Ms.No.10, SCD (POA.A2) Dept. Dated: 14.04.2025).
- ఒక వేళ అభ్యర్థిని పేరులో ఏమైనా మార్పు ఉన్నట్లయితే అది గజెట్ లో గాని కోర్టు ఉత్తర్వులు గాని ఉంటేనే ఆ అభ్యర్థిని పేరును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.
- మొబైల్ అంగన్వాడీ సెంటర్లు గా హైదరాబాద్ లో రెండు అంగన్వాడీ సెంటర్లు పరిగణన లోకి తీసుకోవడం జరిగినది

1. M. B. Huts, ICDS project Charminar మరియు 2. Joshiwadi , ICDS Project Nampally సెంటర్లను ఎంచడం జరిగినది. ఈ అంగన్వాడీ సెంటర్ల కు సెలెక్ట్ అయ్యే

Scanned with OKEN Scanner

అభ్యర్థినులు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు (guidelines) మేరకు సరుకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం మరియు ICDS సేవలను ఇంటింటికి తిరిగి అందించవలసిందిగా ఉంటుంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే ఆదేశాలు (guidelines) ప్రకారం పని చేయవల **సి ఉంటుంది.**

**ఈ క్రింద తెలపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా దరఖాస్తు చేసుకోనవచ్చు.**

G.O. Ms. No. 39, dated: 06.09.2011 of Department for Women, Children, Disabled & Senior Citizens ప్రకారం

1. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
2. అంధత్వం ఉన్నప్పటికీ (Escort) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగిన వారు.
3. కాళ్ళు, చేతులకు సంధించిన అంగ వైకల్యం కలిగినప్పటికీ పూర్వ ప్రధమిక విద్యను నేర్పుటకు గానీ, పిల్లల సంరక్షణ గానీ ఏలాంటి ఆటంకం లేకుండా చేయగలిగిన వారు.

**జత పరచవలసిన ధ్రువపత్ర లు (Scanned copies)**

1. పుట్టిన తేదీ / వయస్సు ధృవీకరణ పత్రము (SSC Certificate)
2. కుల ధృవీకరణ పత్రము (తహసిల్దార్ ద్వారా తీసుకోబడినది)
3. విద్యార్హత ధృవీకరణ పత్రము ఇంటర్మీడియట్/ క్లాస్ 12 మార్కుల జాబితా.
4. నివాస ధృవీకరణ పత్రము (తహసిల్దార్ ద్వారా తీసుకోబడినది)
5. అంగవైకల్యం కలిగిన వారు వైద్యాధికారి ధృవీకరణ పత్రము/ సదరం సర్టిఫికెట్
6. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణ పత్రము
7. ఆనాధ అయితే ఆనాధ సర్టిఫికేట్/ Orphan సర్టిఫికేట్/తల్లి తండ్రు ల మరణ ధృవీకరణ పత్రములు

**దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులకు సూచనలు:** దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు వారు దరఖాస్తు చేసుకున్న అంగన్ వాడి కేంద్రము యొక్క సంబందిత ఐ.సి.డి.యస్ project కార్యాలయములో **తేదీ 23.08.2026, ఉదయం 10.30 AM** నుండి **తేదీ: 01.09.2026 సాయంత్రం 5.00 PM వరకు** తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రములను (Certificates/documents) పరిశీలనకు సమర్పించవలెను (Certificate verification) మరియు దరఖాస్తు తో పాటు దరఖాస్తులో పేర్కొన్న అర్హతలకు సంబందించిన certificate Xerox copy లను (2 sets) జతపరచి ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో ఇవ్వవలెను.

ICDS Project వారీగా ఖాళీల పూర్తి వివరాలు జతపరచడం అయినది.

**ఆన్లైన్ లో అప్లై చేయకుండా మాన్యువల్ గా ఇచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు.** ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు పరచటానికి గానీ, మార్పులు చేయడానికిగానీ జిల్లా కలెక్టర్ గారికి పూర్తి అధికారం కలదు.

(జిల్లా కలెక్టర్, హైదరాబాదు గారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయనైనది).

జిల్లా సంక్షేమ అధికారి
మహిళా, శిశు, దివ్యాంగుల మరియు
వయోవృద్ధుల శాఖ, హైదరాబాదు

Scanned with OKEN Scanner

తెలంగాణ ప్రభుత్వం

## మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాదు జిల్లా

నోటిఫికేషన్ సంఖ్య: 1170/E.O.II/2026

**నోటిఫికేషన్**

తేది: 27.07.2026

హైదరాబాదు జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల (5) ఐ.సి.డి.యస్ Project పరిధిలో ఖాళీగా ఉన్న మెయిన్ అంగన్ వాడి టీచర్ల పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థినుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరనైనది. దరఖాస్తు ప్రారంభ తేదీ: 29.07.2026, ఉదయం 10.30 AM నుండి దరఖాస్తు ముగింపు తేదీ: 22.08.2026 సాయంత్రం 5.00 PM వరకు. ఖాళీలు, విద్యార్హత, వయస్సు, స్థానికత, రిజర్వేషన్‌కు సంబంధించిన మరియు ఇతర సంబంధిత పూర్తి వివరములు http://wdcw.tg.nic.in వెబ్‌సైట్ నందు పొందగలరు.

| క్రమ సంఖ్య | ఐసిడియస్ కార్యాలయం పేరు | అంగన్ వాడి టీచర్లు మొత్తం |
|---|---|---|
| 1 | ఐ.సి.డి.యస్ - చార్మినార్ | 40 |
| 2 | ఐ.సి.డి.యస్ - గోల్కొండ | 27 |
| 3 | ఐ.సి.డి.యస్ - ఖైరతాబాద్ | 17 |
| 4 | ఐ.సి.డి.యస్ - నాంపల్లి | 38 |
| 5 | ఐ.సి.డి.ఎస్ - సికింద్రాబాద్ | 59 |
| | **మొత్తం:** | **181** |

**అభ్యర్థినిలు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు:** సదరు అభ్యర్థినిలు తప్పనిసరిగా ఇంటర్మీడియట్/ క్లాస్ 12 ఉత్తీర్ణులై ఉండవలయును. 01/07/2026 నాటికి వయస్సు, 18 సంవత్సరములు నుండి 35 సంవత్సరములలోపు ఉండాలి. సదరు అభ్యర్థినిలు తప్పనిసరిగా స్థానికంగా సంబంధిత వార్డు వాస్తవ్యులై ఉండవలయును మరియు సంబంధిత తహసిల్దార్ గారిచే ధృవీకరించిన నివాస ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలయును. ఈ నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఒక సంవత్సరములోపు తీసుకున్న నివాస ధృవీకరణ పత్రములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. పోస్టు వారీగా నిర్దేశించిన రోస్టర్ పాయింట్ (కులం/ వర్గం)కు సంబంధించిన అభ్యర్థినులు మాత్రమే అర్హులు. ఒక వేళ అభ్యర్థిని పేరులో ఏమైనా మార్పు ఉన్నట్లయితే అది గజెట్‌లో గాని కోర్టు ఉత్తర్వులు గాని ఉంటేనే ఆ అభ్యర్థిని పేరును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

**దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులకు సూచనలు:** దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు వారు దరఖాస్తు చేసుకున్న అంగన్ వాడి కేంద్రము యొక్క సంబంధిత ఐ.సి.డి.యస్ Project కార్యాలయములో తేదీ 23.08.2026, ఉదయం 10.30 AM నుండి తేదీ: 01.09.2026 సాయంత్రం 5.00 PM వరకు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రములను (Certificates/ Documents) పరిశీలనకు సమర్పించవలెను (Certificate verification) మరియు దరఖాస్తుతో పాటు దరఖాస్తులో పేర్కొన్న అర్హతలకు సంబంధించిన Certificate Xerox copyలను (2 sets)ను జతపరచి ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో ఇవ్వవలెను.

**ఆన్‌లైన్‌లో అప్లైచేయకుండా మాన్యువల్‌గా ఇచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు.** ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు పరచటానికి గానీ, మార్పులు చేయడానికిగానీ జిల్లా కలెక్టర్ గారికి పూర్తి అధికారం కలదు.

(జిల్లా కలెక్టర్, హైదరాబాదు గారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయనైనది)

సం/- **జిల్లా సంక్షేమ అధికారి**
మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల
సంక్షేమ శాఖ, హైదరాబాదు

DIPR R.O. No. 6833-PP/CL/ADVT/2026-27, Date: 27-07-2026

EENADU GREATER HYDERABAD EDITION
28/07/2026

Scanned with OKEN Scanner

# حکومت تلنگانہ

## محکمہ بہبودی خواتین، اطفال، معذورین و معمرین ضلع حیدرآباد

نوٹیفکیشن نمبر 1170/E.O.II/2026

مورخہ: 27-07-2026

## اعلامیہ

ضلع حیدرآباد میں محکمہ بہبودی خواتین، اطفال، معذورین و معمرین کے احاطہ میں (5) آئی سی ڈی ایس پراجکٹ کے تحت مخلوعہ اصل آنگن واڑی ٹیچرس کی جائیدادوں پر تقررات کیلئے اہل خواتین امیدواروں سے آن لائن درخواست طلب کی جارہی ہیں۔ درخواست کا آغاز 29-07-2026 صبح 10.30 سے درخواستوں کا اختتام تاریخ 22-08-2026 شام 5.00 بجے تک رکھا گیا ہے۔ مخلوعہ جائیدادوں کے علاوہ تعلیمی قابلیت، عمر، مقامی، ریزرویشن سے متعلق اور دیگر متعلقہ مکمل اطلاعات کیلئے http://wdcw.tg.nic.in ویب سائٹ سے حاصل کی جاسکتی ہیں۔

| سلسلہ نشان | آئی۔ سی۔ ڈی۔ ایس دفتر کا نام | جملہ آنگن واڑی ٹیچرس |
|---|---|---|
| 1 | آئی۔ سی۔ ڈی۔ ایس۔ چارمینار | 40 |
| 2 | آئی۔ سی۔ ڈی۔ ایس۔ گولکنڈہ | 27 |
| 3 | آئی۔ سی۔ ڈی۔ ایس۔ خیریت آباد | 17 |
| 4 | آئی۔ سی۔ ڈی۔ ایس۔ نامپلی | 38 |
| 5 | آئی۔ سی۔ ڈی۔ ایس۔ سکندرآباد | 59 |
| | جملہ | 181 |

**امیدواروں کیلئے درخواست داخل کرنے کیلئے لازمی قابلیت:** امیدوار لازمی طور پر انٹرمیڈیٹ/12 ویں کامیاب ہونا چاہئے۔ تاریخ 01/07/2026 تک امیدوار کی عمر 18 سال سے 35 سال کے درمیان ہونی چاہئے۔ امیدواروں کیلئے لازمی ہوگا کہ وہ مقامی وارڈ سے تعلق رکھتے ہوں اور امیدوار کو مقامی تحصیلدار سے اس کا تصدیقی صداقت نامہ پیش کریں۔ اس نوٹیفکیشن (اعلامیہ) کی اجرائی سے اندرون ایک سال پہلے کا جاری کردہ مقامی سرٹیفکٹ ہی قابل قبول رہے گا۔ جائیداد کے متعلق مقرر کردہ روسٹر پوائنٹ (ذات/طبقہ) سے تعلق رکھنے والے امیدوار ہی اہل ہوں گے۔ دیگر صورت امیدوار کے نام میں کسی بھی قسم کی تبدیلی پائی جاتی ہے تو پھر اس کو گزٹ یا پھر عدالتی احکامات کی موجودگی میں اس نام کو قبول کیا جائے گا۔

**درخواست گذار امیدواروں کیلئے ہدایت:** درخواست گذار امیدوار اپنے متعلقہ آنگن واڑی مرکز سے تعلق رکھنے والے آئی۔ سی۔ ڈی۔ ایس پراجکٹ دفتر میں تاریخ 23-08-2026 صبح 10.30 بجے تا تاریخ 01-09-2026 شام 5.00 تک اصل سرٹیفکٹ دستاویزات جانچ کے لئے پیش کریں۔ سرٹیفکٹ ویریفکیشن اور درخواست کے ساتھ درخواست میں بتائی گئی اہلیت سے متعلق سرٹیفکیٹس کی زیراکس کاپی کے (دو) سیٹس کو منسلک کرتے ہوئے آئی۔ سی۔ ڈی۔ ایس دفتر میں پیش کریں۔

آن لائن کے ذریعہ داخل کئے بغیر مینول پیش کی جانے والی درخواستوں کو قبول نہیں کیا جائے گا۔ اس نوٹیفکیشن کو مکمل برخاست کرنے یا پھر تبدیلی کرنے کا مکمل اختیار ضلع کلکٹر کو رہے گا۔

(ضلع کلکٹر حیدرآباد کی اجازت سے اس اعلامیہ کو جاری کیا گیا ہے)

ڈسٹرکٹ ویلفیر آفیسر
محکمہ بہبودی اطفال، معذورین و معمرین، ضلع حیدرآباد

(DIPR.R.O.NO.6834-PP/CL/Advt/2026-27)

SIASAT HYDERABAD EDITION
28/07/2026.

Scanned with OKEN Scanner